# <u>వ్యవసాయ ఉత్పత్తి మార్కెటింగ్</u>

**Module – V**

**Inter-reginal and International trade in agriculture; emerging scenario of international trade in agricultural commoditries, concept of terms of trade and balance of payments, WTO and Indian o agriculture with special reference to Andhra Pradesh.**

**ESSAY QUESTIONS & ANSWERS.**

**ప్ర.1. ఆంధ్రప్రదేశ్ ని దృష్టిలో ఉంచుకొని భారత వ్యవసాయ రంగంపై WTO ప్రభావమును చర్చింపుము.**

భారత ప్రభుత్వం General Agreement on Trade and Tariff (GATT) వ్యవస్థ క్రింద దాని అధ్యక్షుడు డంకెల్ (Dunkel) చేసిన ప్రతిపాదనలు అంగీకరించినది. డంకెల్ ముసాయిదాలో పొందుపరచిన అంశాలను ఆమోదించుచూ సభ్యదేశాలు సంతకం చేసిన తర్వాత GATT స్థానంలో 1995 జనవరి 1వ తేదీ నుండి ప్రపంచ వాణిజ్య సంస్థ (World Trade Organisation) WTO ఏర్పాటు అయినది. ఈ ప్రతిపాదనలు ఎంతవరకు భారత వ్యవసాయరంగం పై ప్రభావం కల్గి ఉంటాయను విషయమై వాదోపవాదములున్నవి. హానికరమని కొందరు వాదించగా మరికొందరు అనుకూల ప్రభావం కల్గుతుందని వాదించుచున్నారు.

వ్యవసాయ రంగములో, డంకెల్ ప్రతిపాదనలకు సంబంధించి రెండు ప్రధాన విషయములున్నవి

(1) విత్తనముల పేటెంట్ హక్కులు,

(2) వ్యవసాయ సబ్సిడీలు.

**1. విత్తన పేటెంట్ హక్కులు (seed patent rights) :** వ్యవసాయరంగంలో వాడు విత్తనములను రైతులు ఆయా విత్తనముల పంటలో కొంతభాగం దాచి పెట్టుకొని మరల వాటిని పంట ఉత్పత్తికి ఉపయోగిస్తారు. హరితవిప్లవం క్రింద దేశములోనికి వచ్చిన వివిధ రకముల సంకర విత్తనములకు పేటెంట్ హక్కులు అనగా పేటెంట్ హక్కు ఉన్నవారే దీనిని విక్రయించవలెనని, ఈ హక్కు ఉన్న వారి దగ్గర ఈ విత్తనములను కొనవలెనను చట్టం లేదా నిబంధనలేదు. అయితే డంకల్ ప్రతిపాదనల క్రింద ఈ విత్తనములకు పేటెంట్ హక్కు బహుళ జాతీయ సంస్థలకు (Multi national companies) ఇవ్వబడుతుందని భావించుచున్నారు. అలా పేటెంట్ హక్కు ఇచ్చిన యెడల రైతులు తమకు కావలసిన విత్తనములను పేటెంట్ హక్కుగల ఈ సంస్థలనుండే కొనవలె. తమ పంటలో దాచి పెట్టుకొని మరల ఆ

విత్తనములను వాడు కొనుటకు వీలుండదు. దీనివలన విత్తన వ్యయములు బాగా పెరుగుతాయి. ఉదాహరణకు బహుళజాతి సంస్థలు విక్రయించు టొమాటో (Tomato) విత్తనములు కిలోధర రూ. 20,000 ఉంటుందని, అదే భారత సంకరజాతి విత్తనం కిలో ధర రూ. 1,500 మాత్రమేనని ఒక అంచనా. దీనివలన భారత రైతులు అభివృద్ధి చెందుతున్న ఆధునిక సంకరజాతి విత్తనములను పొందగలిగే శక్తిని కోల్పోతారని వ్యవసాయ రంగం వ్యయాలు పెరగటమే గాక ఉత్పత్తి తగ్గుతుందని ఈ ప్రతిపాదనలపై విమర్శ.

బహుళజాతీయ సంస్థలు తమకున్న భారీవనరులలో నూతన అధిక దిగుబడి విత్తనములను అభివృద్ధి చేయవచ్చు. అయితే భారతదేశములో నున్న రైతులలో అత్యధిక శాతం చిన్న మరియు సన్నకారు రైతులు. బహుళ జాతీయ సంస్థలు అభివృద్ధి పరచిన విత్తనములను వీరుకొనే పరిస్థితులో లేరు. ధనిక రైతులు మాత్రమే కొనగలరు. వారు మాత్రమే వీటినికొని పంట పండించి ఎగుమతి చేయగలరు. కాబట్టి ధనిక రైతులే ప్రయోజనం పొందుతారు. జాతీయ విత్తనములు పెంచుట, అభివృద్ధి చేయుట దెబ్బ తింటుంది అని విమర్శించబడుచున్నది.

అయితే ప్రభుత్వం ఈ విమర్శ వాస్తవం కాదని చెప్పినది. డంకల్ ప్రతిపాదనలలో విత్తనముల పేటెంట్ హక్కుల అంశం లేదని, మొక్కల రక్షణ విషయం మాత్రమే ఉన్నదని ప్రకటించినది. కొన్ని రకముల మొక్కల రక్షణకు, నూతన మొక్కల రకములు, ఉత్తమ నాణ్యతగల విత్తన అభివృద్ధి .ఉత్తేజ పరచుటకు, పరిశోధన అభివృద్ధికి, ప్రభుత్వం త్వరలో చట్టం చేయబోవుచున్నది. విత్తనముల వాణిజ్య విక్రయములపై నియంత్రణ ఉన్నదేకాని రైతులపై నిషేధములు లేవని ప్రభుత్వం తెలుపుచున్నది.

విదేశముల వ్యవసాయ వస్తువులకు భారతదేశ మార్కెటులో 2 నుండి లేదా 5 శాతం వరకు స్వేచ్ఛగా వదలివేయవలెనను ప్రతిపాదన ఉన్నదని విమర్శించుచున్నారు. శాతము చూడగా ఇది తక్కువగ నున్నప్పటికి పరిమాణము (Quantity) చూచిన యెడల చాలా ఎక్కువగా ఉంటుంది. అయితే దీని వలన భారతదేశ రైతులు తమ పోటీశక్తిని పెంచుకొని వ్యవసాయరంగం ఉన్నత స్థాయికి చేరుస్తారని మరికొందరి అభిప్రాయం. పైగా భారతదేశమునకు విదేశ చెల్లింపులలోటు ఉన్నంతవరకు ఈ అంశము వర్తించదు.

**2. వ్యవసాయ సబ్సిడీలు :** వ్యవసాయరంగమునకు సబ్సిడీలు రద్దు చేయవలెనని డంకల్ ప్రతిపాదనలలో ఒక అంశం. అయితే ఈ సబ్సిడీలు 10 శాతమునకు మించినపుడే ఈ అంశం వర్తిస్తుంది. అయితే భారతదేశములో ఈ

10 శాతమునకన్న చాలా తక్కువగనున్నందున వ్యవసాయ రంగమునకిచ్చు స డీలను రద్దు చేయనవసరం లేదని ప్రభుత్వం ప్రకటించినది.

మొత్తం మీద వ్యవసాయరంగమునకు సంబంధించిన డంకల్ ప్రతిపాదనల వలన భారత వ్యవసాయ రంగంపై హానికర ఫలితము లేవీ ఉండవని ప్రభుత్వం ప్రకటించినది. భారతదేశంలో మొత్తం మద్దతు మదింపు (Aggregate Measurement support; AMP) 2.9 లేదా 6కుమించిలేదని వాణిజ్య మంత్రిత్వశాఖ తెల్పినది.

**ప్ర. 2. వివిధ వ్యవసాయ వస్తువుల వర్తమాన స్థితిగతులు, అంతర్జాతీయ వ్యాపారంలో వ్యవసాయ రంగం పాత్రను వివరింపుము.**

అంతర్జాతీయ వ్యాపారంలో భారత వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషించుచున్నది. చాలా కాలం వరకు మన వ్యవసాయ ఉత్పత్తులలో ప్రధానంగా 3 రకాల ఉత్పత్తులైన నూలు, వస్త్రాలు, జనుము, టీలు అంతర్జాతీయ ఎగుమతులలో 50% వరకు ఉండేవి. వీటికి ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను కూడా కలిపినచో మన మొత్తం విదేశీ వ్యాపారంలో వ్యవసాయరంగం వాటా 70% చేరుతుంది. ప్రస్తుతం భారతదేశం పత్తి, పొగాకు, సుగంధ ద్రవ్యాలు, పంచదార, బియ్యం, కాఫీ, టీ, చేపలు మాంసం, పండ్లు, పప్పుధాన్యాలు, నూనెపిండి, జీడిపప్పు మొదలైన వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసి విలువైన విదేశీ మారక ద్రవ్యంలను సంపాదించుచున్నది. భారతదేశంలో ప్రధానంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు ఈ క్రింది పట్టికలో చూపబడింది.

| సంవత్సరం | మొత్తం ఎగుమతులు | ఎగుమతి చేసిన వ్యవసాయ ఉత్పత్తుల విలువ | వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి శాతం |
|---|---|---|---|
| 1960 -61 | 642 | 584 | 44.2 |
| 1970- 71 | 1535 | 487 | 31.7 |
| 1980-81 | 6711 | 2057 | 30.7 |
| 1990-91 | 32553 | 6317 | 19.4 |
| 2000-01 | 2,03,571 | 28,582 | 14.0 |
| 2010-11 | 11,42,922 | 1,11,393 | 9.7 |
| 2016-17 | 10,39,797 | 1,07,885 | 10.4 |

పై పట్టికలోని గణాంక వివరాలను పరిశీలించినచో మన దేశం నుండి ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తుల విలువ క్రమంగా పెరుగుచున్నది. 1960-61లో మనదేశం ఎగుమతి చేసిన మొత్తం వ్యవసాయ ఉత్పత్తుల విలువ

284 కోట్ల రూపాయలు. కాగా 2011-12 నాటికి ఈ విలువ 1,80,279 కోట్ల రూపాయలకు పెరిగింది. మొత్తం ఎగుమతుల విలువలో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల విలువను (%) శాతంలో పరిశీలించిన 1960-61లో 44.2% ఉండగా 2011-12 నాటికి 12.3 % తగ్గినది. ఇందుకు కారణం ఎగుమతుల విలువలో వ్యవసాయ ఉత్పత్తుల విలువ పెరిగినప్పటికీ శాతం రూపంలో తగ్గినది. ఇందుకు కారణం 1991 తరువాత మన దేశంలో ప్రవేశ పెట్టబడిన నూతన ఆర్ధిక సంస్కరణలు - సరళీకరణ, ప్రవేటీకరణ, ప్రపంచీకరణ - ఫలితంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల విలువ పెరిగింది. నూతన ఆర్ధిక సంస్కరణలో భాగంగా భారత ప్రభుత్వం 1991లో వ్యవసాయ వస్తువుల ఎగుమతి నిషేధ వస్తువుల జాబితాను రద్దు చేసినది. మూలధన వస్తువుల ఎగుమతుల అభివృద్ధి పథకంను వ్యవసాయ రంగంనకు వర్తింపచేసినది. దీనివలన వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెరిగినవి. ఎగుమతులకు ప్రత్యేకంగా కేటాయించిన ప్రాంతాలలో వ్యవసాయ సంబంధిత సంస్థలను నెలకొల్పవచ్చును.

ఇది వరకు కంట్రోల్స్, లైసెన్సు కావలసిన కొన్ని వ్యవసాయ వస్తువులను ఈ నిబంధనల నుండి తొలగించటం జరిగింది. ఉదా: ఆవాలు, కొబ్బరి. అయితే సరళీకృతం, విధానం, పారిశ్రామిక రంగానికి వర్తించిన విధంగా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి వర్తింపచేయుటలో విఫలం అయినది. అందువల్ల మన దేశం నుండి జరిగే వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల శాతం మెరుగుపడలేదు

### భారతదేశం ఎగుమతి చేసే ప్రధాన వ్యయసాయ ఉత్పత్తులు :

మనదేశం నుంచి వ్యవసాయ ఎగుమతులు ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలకు జరుగుతున్నాయి. ప్రధానంగా బియ్యం, గోధుమలు, వేరుశనగ, మొక్కజొన్న పాల ఉత్పత్తులు, పూల ఉత్పత్తులు, పండ్లు, మాంసము, కోడిగుడ్లు వంటి ప్రధాన ఉత్పత్తులు ఎగుమతి జరుగుతున్నాయి. 2016-17 సం||లో 27.179 కోట్ల విలువ అయిన మాంసము మరియు మాంసము ఉత్పత్తుల ఎగుమతులు జరిగినవి, ఎగుమతి చేసే విలువ ఆధారంగా ఇది అత్యధికం పరిమాణం ఆధారంగా పరిశీలిస్తే బియ్యము, బాసుమతి బియ్యం, కూరగాయలు, గోధుమలు మొదటి నాలుగు స్థానాలలో గలవు. క్రింది పట్టికలను భారతదేశంలో జరిగే ప్రధాన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల విలువ చూపబడింది.

### భారతదేశం ఎగుమతి చేసే ప్రధాన వ్యవసాయ ఉత్పత్తులు (రూ. కో॥లలో)

| వ్యవసాయ ఉత్పత్తి | ఎగుమతి విలువ (కో॥ రూ॥లలో) |
|---|---|
| **1. బాసుమతి బియ్యం** | 21,605 |
| **2.బియ్యం** | 17,121 |
| **3. గోధుమ** | 444 |
| **4. వేరుశనగ** | 5,453 |
| **5. ఇతర పప్పుధాన్యాలు** | 1,424 |
| **6. పాల ఉత్పత్తులు** | 1,712 |
| **7. పండ్లు మరియు కూరగాయలు** | 528 |
| **అన్ని ఇతర ఉత్పత్తులు** | 59,598 |
| మొత్తం | 1,07,885 |

**బారతదేశం ప్రపంచంలోకెల్ల అత్యధికంగా బాసుమతి బియ్యం, పాల ఉత్పత్తులు వేరుశనగ ఉత్పత్తులు ఎగుమతి చేసే దేశం. 2013-14 మరియు 2016 - 17 మధ్య వ్యవసాయ ఎగుమతులు 22% క్షీణించగా వ్యవసాయ దిగుమతులు 62% మేర పెరిగినాయి. అయినప్పటికీ పాలు, బియ్యం, గోధుమలు, మాంసం, రొయ్యలు, మొదలగు ఉత్పత్తుల ఎగుమతులు గణనీయంగా పెరిగినాయి. సుగంధ ద్రవ్యాలు ప్రపంచంలో అత్యధికంగా ఉత్పత్తి చేసి వినియోగించే మరియు ఎగుమతి చేసే దేశం భారతదేశం. ఇది 9% వృద్ధి రేటును సాధించినాయి. మొత్తం మీద 2016-17 సం||లో 1,07,885 కో||రూ||లలో విలువ అయిన ఎగుమతులను 2016-17 సం||లో సాధించినాము. 1,07, 885 కోట్ల రూపాయలు విలువ అయిన ఎగుమతులను 201617 సం||లో సాధించినాము.**

***ప్ర. 3. ప్రాంతీయ మరియు అంతర్జాతీయ వ్యాపారంలో వ్యవసాయ వస్తువుల వాణిజ్యం గురించి వివరింపుము.***

**ఒక దేశ ఆర్థికాభివృద్ధి ప్రారంభ దశలో వ్యవసాయ రంగానికి వ్యవసాయ దిగుమతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలు వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేస్తాయి. స్వాతంత్ర్యం వచ్చునాటికి మనదేశం కూడా జనపనార, తేయాకు, నూలువస్త్రాలు వంటి వ్యవసాయరంగ వస్తువులను ప్రధానంగా ఎగుమతి చేసేవి. 1990 సం|| తరువాత ప్రపంచ వ్యాప్తంగా లోభల్ మిలేజ్ భావనతో ప్రపంచీకరణను ప్రవేశ పెట్టడంతో దేశాల ఎగుమతి దిగుమతులలో తీవ్ర పరిమాణాలు సంభవించినాయి.**

**భారతదేశం నుండి ఎగుమతులు చేసే ప్రధాన ఆసియన్ దేశాలు :** వియత్నాంకు 15,093 కోట్ల రూపాయల ఎగుమతులు చేస్తున్నాము. మలేసియాకు 4,088 కోట్ల రూపాయల ఎగుమతులు చేస్తున్నాము. ఇండోనేషియాలకు 3,428 కోట్ల రూపాయల ఎగుమతులు చేస్తున్నాము. ఫిలిప్పైన్స్ 1,518 కోట్ల రూపాయల ఎగుమతులు జరుగుతున్నాయి. సింగపూరు 1,082 కోట్ల రూపాయల ఎగుమతులు చేస్తున్నాము. థాయిలాండకు 874 కోట్ల రూపాయల ఎగుమతులు చేస్తున్నాము. బ్రూనెకు 89 కోట్ల రూపాయల ఎగుమతులను మయన్మారకు 62 కోట్ల రూపాయల ఎగుమతులను కాంబోడియాకు 28 కోట్ల రూపాయల ఎగుమతులను, లావోరిపబ్లిక్ కు 5 కోట్ల రూపాయల ఎగుమతులు చేస్తున్నాము. ఎగుమతులలో ప్రధానంగా బాసుమతి బియ్యం, బియ్యం, గోధుమలు, మొక్కజొన్న, ఇతర పప్పుధాన్యాలు, వేరుశనగ, పాల ఉత్పత్తులు, పూలు, పండ్లు మరియు కూరగాయలు ప్రధానంగా ఎగుమతులు జరుగుతున్నాయి. మొత్తం 26,269 కోట్ల రూపాయలు ఎగుమతులు జరుగుతున్నాయి.

**భారతదేశం నుండి దిగుమతి చేసుకొనే ప్రధాన దేశాలు - ప్రధాన ఉత్పత్తులు**

| పంట | టాప్ 3 దేశాలు (మొత్తంలో శాతం) |
|---|---|
| బాసుమతి బియ్యం | సౌది అరేబియా (20.89%)<br>ఇరాన్ (17.56%)<br>UAE (14.60%) |
| బియ్యం | బెనిన్ (9.97%)<br>నేపాల్ (8.32%)<br>సెనెగల్ (7.49%) |
| గోధుమ | నేపాల్ (69.56%)<br>బంగ్లాదేశ్ (13.50%)<br>UAE |
| మొక్కజొన్న | నేపాల్ (56.22%)<br>బంగ్లాదేశ్ (13.46%)<br>శ్రీలంక (6.62%) |
| వేరుశనగ | ఇండోనేషియా (26.54%)<br>వియత్నాం (21.07%)<br>మలేషియా (9.23%) |

| | |
|---|---|
| ఇతర పప్పుధాన్యాలు | పాకిస్తాన్ (12.58%)<br>సౌది అరేబియా (10.37%)<br>UAE (9.04%) |
| పాల ఉత్పత్తులు | UAE (22.44%)<br>బంగ్లాదేశ్ (13,76%)<br>భూటాన్ (12.06%) |
| పూలు | UAE (18.11%)<br>UK (12.51%)<br>జర్మనీ (11.42%) |
| పండ్లు మరియు కూరగాయలు | బంగ్లాదేశ్ (19.93%) విత్తనాలు<br>పాకిస్తాన్ (14.68%)<br>UAE (13.92%) |

ఆంధ్రప్రదేశ్ నుండి ఎగుమతులు జరిగే ప్రధాన పంటలు : ఆంధ్రప్రదేశ్ నుండి ప్రధానంగా బియ్యం, మాంసం, పప్పుధాన్యాలు, బెల్లం, బాసుమతి బియ్యం, పౌలీ ఉత్పత్తులు, పళ్ళు మరియు కూరగాయల విత్తనాలు ప్రధానంగా ఎగుమతి చేస్తున్నాయి. ఈ ఎగుమతులు పశ్చిమ ఆఫ్రికా, పశ్చిమ ఆసియా, దక్షిణ ఆఫ్రికా, SACU ఉత్తరాఫ్రికా, ఆసియన్, దక్షణ ఆసియా ఎగుమతులు జరుగుతున్నాయి.

బియ్యం : , పశ్చిమ ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ ఆసియా, పశ్చిమ ఆసియా, తూర్పు ఆఫ్రికాలకు బియ్యం ఎగుమతులు జరుగుతున్నాయి.

మాంసం : ఆసియన్ దేశాలకు మాంసం ఉత్పత్తులు ఎగుమతి చేస్తున్నాము.

పప్పుధాన్యాల ఉత్పత్తులు : పశ్చిమ ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ ఆసియా, పశ్చిమ ఆసియా, తూర్పు ఆఫ్రికా

బెల్లం : ఆసియన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నాము.

## భారతదేశం నుండి ఎగుమతులు చేసే ప్రధాన ఆసియన్ దేశాలు

| దేశం పేరు | ఎగుమతుల విలువ కో|| రూ||లలో |
|---|---|
| వియత్నాం | 15,093 |
| మలేసియా | 4,088 |
| ఇండోనేషియా | 3,428 |
| ఫిలిప్పైన్స్ | 1,518 |
| సింగపూర్ | 1,082 |

| | |
|---|---|
| థాయిలాండ్ | 874 |
| బ్రూనే | 89 |
| మయన్మార్ | 62 |
| కాంబోడియా | 28 |
| లావోరిపబ్లిక్ | 5 |
| మొత్తం = | 26,269 |

**బాసుమతి బియ్యం :** బాసుమతి బియ్యంను సౌదీ అరేబియాకు 20.89%ను, ఇరాన్ కు 17.56%ను, UAE కు 14.60%ను ఎగుమతులు జరుగుతున్నాయి.

**బియ్యం :** బెనిన్ 9.97%, నేపాల్ 8.32%, సెనెగల్ - 7.49%కు ఎగుమతులు జరుగుతున్నాయి.

**గోధుమలు :** ప్రధానంగా నేపాలకు 69.65% ఎగుమతిని బంగ్లాదేశ్ 13.50% UAE లకు ఎగుమతి చేస్తున్నాము.

**మొక్కజొన్న :** - మొక్కజొన్న నేపాల్ కు 56.22% ఎగుమతిచేయగా, బంగ్లాదేశ్ కు 13.46%ను, శ్రీలంకకు 6.62%ను ఎగుమతి చేస్తున్నాము.

**ఇతర పప్పుధాన్యాలు :** పాకిస్తాన్ కు 12.58%, సౌది అరేబియాకు 10.37%ను UAE కు 9.04%ను ఎగుమతి చేస్తున్నాము.

**పూలు :** UAE 18.11% ఎగుమతులను, జర్మనీకి 11.42% ఎగుమతులు జరుగుతున్నాయి.

**పండ్లు మరియు కూరగాయల విత్తనాలు:** బంగ్లాదేశ్ 19.92% ఎగుమతులను పాకిస్తాను 14.68%ను, UAE 13.92% ఎగుమతులు చేస్తున్నాయి.

## ఆంధ్రప్రదేశ్ నుండి ఎగుమతులు జరిగే ప్రధాన పంటలు

| | |
|---|---|
| బియ్యం<br><br><br><br>మాంసం<br>పప్పుధాన్యాల ఉత్పత్తులు<br>బెల్లం<br>బాసుమతి బియ్యం<br>పౌల్ట్ ఉత్పత్తులు<br>పళ్ళు మరియు కూరగాయల | పశ్చిమ ఆఫ్రికా, ఇతర పశ్చిమ ఆసియా, దక్షిణ ఆఫ్రికా, SAUC ఉత్తరాఫ్రికా, ఆసియన్, దక్షిణ ఆసియా.<br>ఆసియన్<br>పశ్చిమ ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ ఆసియా, పశ్చిమ ఆసియా, తూర్పు ఆఫ్రికా,<br>ఆసియన్ |

| | |
|---|---|
| విత్తనాలు<br>మొక్కజొన్న<br>కాయ ధాన్యాలు<br>పళ్ళు<br>మాంసం<br>పూలు<br>మామిడిపండ్లు<br>కోకో ఉత్పత్తులు<br>దోసకాయలు మరియు దొండకాయలు<br>పాల ఉత్పత్తులు | |

**SHORT ANSWER QUESTIONS**

***ప్ర. 1. వ్యవసాయరంగ ఒడంబడికలో గల ముఖ్యాంశాలేవి ? వాటి వల్ల భారత వ్యవసాయరంగానికి గల ప్రయోజనాలను, సమస్యలను తెల్పుము.***

వ్యవసాయరంగ ఒడంబడిక 1-1-1995 నుండి అమలులోనికి వచ్చినది. ఈ ఒడంబడికలో గల అంశాల దృష్ట్యా అభివృద్ధి చెందిన దేశాలు 6 సంవత్సరాలలోపు అనగా 2000 సం||రము నాటికి సుంకాల తగ్గింపును అమలు చేయవలసి ఉన్నది. అభివృద్ధి చెందుతున్న దేశాలు 10 సం||రాల లోపు అనగా 2004 సం||రం లోపు వాటి సుంకాల తగ్గింపును అమలు చేయవలయును. అతి తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు ఈ విధమైన సుంకాల తగ్గింపును అమలు చేయవలసిన అవసరం లేదు. ఈ ఒడంబడికలో చేర్చబడిన ఉత్పత్తుల సామాన్యంగా వ్యవసాయంలో పరిగణించే వస్తువులు. ఇందుకు మినహాయింపులు చేపలు, అటవీ ఉత్పత్తులు, రబ్బర్, జనపనార, కొబ్బరి పీచు మొ||వి.

వ్యవసాయ ఒడంబడిక వ్యవసాయం, వ్యాపారములకు సంబంధించిన మూడు అంశాలను కలిగి ఉన్నది. అవి : (ఎ) మార్కెటు సామీప్యం, (బి) స్వదేశీ మద్ధతు, మరియు (సి) ఎగుమతులకు ఇచ్చే సబ్సిడీలు.

**భారతదేశం మీద వ్యవసాయ ఒడంబడిక ప్రభావము :**

**(1) సుంకాల మార్గాలు:** WTO ఒప్పందం వలన సుంకాలను విధించడం ద్వారా వచ్చే వస్తువులలో 67 శాతం ఒప్పందానికి లోబడి ఉండవలెను. WTO రాకముందు వీటిశాతం 6 శాతం మాత్రమే. ఒక దేశంలో ఒక వస్తువు మీద సుంకపు ఒప్పందం ఉన్నచో ఆ వస్తువుపై సుంకాన్ని పెంచే అవకాశం ఉండదు. వ్యవసాయ ఉత్పత్తులపై విధించే సుంకాల రేటును 24 శాతానికి తగ్గించవలయును. ఈ ప్రక్రియ 1996 నుండి మొదలైన 2005 నాటికి అనగా 10

సం||రాలలో అభివృద్ధి చెందుతున్న దేశాలన్నీ అమలు చేయవలసి ఉన్నది. చెల్లింపుల శేషంలో సమస్యలు ఉన్నపుడు పరిమాణాత్మక పరిమితులను విధించవచ్చును.

**(2) పరిమాణాత్మక మార్గాలు:** సుంకాల ద్వారా వచ్చే 8 సంఖ్యస్థాయి వద్ద ఉండే 2714 వస్తువులను 1997లో WTO ప్రకటించినది. భారతదేశపు చెల్లింపుల వేషంలో మెరుగుదల ఉన్నందున చెల్లింపుల శేషం దృష్ట్యా గల పరిమాణాత్మక పరిమితులను క్రమంగా తొలగించవలయును. అమెరికా, భారతదేశాల మధ్య వచ్చిన ఒప్పందం దృష్ట్యా భారతదేశం 2001 ఏప్రియల్ 1వ తేదీ నాటికి పరిమాణాత్మక పరిమితులను తొలగించవలయును. భారతదేశ EXIM విధానం 31 మార్చి 2000 నాటికి 714 వస్తువుల మీద పరిమితులను తొలగించినది. 31 మార్చి 2001లో ప్రకటించిన EXIM విధానం మిగిలిన 15 వస్తువుల పైన గల ఆంక్షలను తొలగించినది.

**(3) స్వదేశీ మద్దతు:** భారతదేశం మార్కెటు ధర మద్దతు తప్ప ఏ వస్తువునకు ప్రత్యేక మద్దతును కల్పించలేదు. 1986-88 మధ్యకాలంలో 22వస్తువులకు మార్కెట్ ధర మద్దతు పథకాలున్నప్పటికీ GATT లో 19 వస్తువులను మాత్రమే చేర్చబడినవి. అవి : వరి, గోధుమ, జొన్న, సజ్జ, మొక్కజొన్న, బార్లీ, కందిపప్పు, వేరుశనగ, Rape Seed, ప్రత్తి, సోయాబీన్, మినపప్పు, పెసరపప్పు, పొగాకు, చెరకు, జనపనార మొ||వి.

వస్తేతర ప్రత్యేక సబ్సిడీలను ఎరువులు, విత్తనాలు, నీరు, పరపతి, విద్యుశ్చక్తిలకు యిచ్చిన సబ్సిడీలను దృష్టిలో ఉంచుకొని లెక్కించబడును. పైన వివరించిన 1986-88 మధ్య కాలంలో వస్తేతర AMS (Aggregate Measure of Support) రు. 4581 కోట్లు. వస్తు సంబంధిత వస్తేతర సంబంధిత ప్రత్యేక AMS మొత్తాన్ని పరిశీలించినచో, రు. 19,869 కోట్లుగా నున్నది. అనగా మొత్త వ్యవసాయ ఉత్పత్తి విలువలో 18 శాతం అన్నమాట.

వస్తువు యొక్క ప్రత్యేక AMSను గణించుటకు అంతర్జాతీయ ధరను దేశీయధర నుండి తీసివేయగా వచ్చిన మొత్తాన్ని వస్తువు యొక్క పరిమాణంతో హెచ్చవేయగా వచ్చే మొత్తము.

భారతదేశపు మొత్తం AMS ఋణాత్మకంగా నుండుటయేగాక, చాలా ఎక్కువ మేరకు ఉన్నందున, తగ్గింపు ఒప్పందాలను అమలు చేయవలసిన అవసరం రాలేదు. GATT కు సమర్పించిన పట్టికలో భారతదేశం ఎటువంటి తగ్గింపు ఒప్పందాలను పేర్కొనలేదు. 1995-96లో చూపిన వస్తువులకు గల ప్రత్యేక సంఖ్యమొత్తం ఉత్పత్తిలో 38.47 శాతం, వస్తేతర ప్రత్యేకత సంఖ్య 7.52

శాతం. వ్యవసాయ ఒప్పందంలో గల ఆర్టికల్ 6 క్రింద చూపిన తక్కువ ఆదాయం, వనరుల సంఖ్య లేమిగల పేద రైతులకు యిచ్చే దేశీయ మద్దతుకు గల గణాంకాలకు మినహాయింపు ఉంది గనుక అది కూడా పరిగణనలోనికి తీసుకొని ఆ మద్దతును గూడా AMS నుండి తీసివేయుటకు అవకాశం ఉన్నది. అన్ని రకాల మద్దతును కలగలిపి చూపినప్పటికీ భారతదేశంలో మొత్తం ఉండవలసిన 10 శాతం కంటే తక్కువగానున్నది.

**(4) ఎగుమతుల సబ్సిడీలు:** భారతదేశంలో వ్యవసాయోత్పత్తులను ఎగుమతి చేసే వారికి ప్రత్యక్ష సబ్సిడీ ఏదీరాదు. వ్యవసాయ ఆదాయము మొత్తము ఆదాయ పన్ను నుండి మినహాయింపు ఉన్నది గమన దీనిని మాత్రమే సబ్సిడీగా భావించవలెను. పండ్లు, కూరగాయలు, పూల సంబంధిత వస్తువుల ఎగుమతులను ఓడల ద్వారా ఎగుమతి చేసేటపుడు వాటి రవాణా వ్యయం మీద సబ్సిడీ ఉన్నది. ఒప్పదల పట్టికలో భారతదేశం సబ్సిడీలను యిచ్చే హక్కును ద్రవ్య పరిహార మద్దతు విధానాన్ని అమలుజేసే కాలంలో ఉపయోగించుకుంటామని సూచించినది.

భారతదేశం తన మంత్రిమండలి ఆమోదంతో జనవరి 15వ తేదీ 2001లో సంప్రదించవలసిన ప్రతిపాదనలను దాఖలు చేసినది. మార్కెటు సామీప్యానికి, స్వదేశీ మద్దతు, ఎగుమతుల సబ్సిడీలు, ఆహార భద్రతకు సంబంధించిన అంశాలను ఈ ప్రతిపాదనలలో చేర్చుట జరిగినది. మనదేశపు లక్ష్యాలైన ఆహారభద్రత, దేశీయ విధానం ద్వారా పేదరిక నిర్మూలన గ్రామీణాభివృద్ధి, గ్రామీణ ఉపాధి కొరకు తీసుకున్న చర్యలను సంరక్షించుకొనుచూ అభివృద్ధి చెందిన దేశాలకు మన వ్యవసాయ ఎగుమతులకు ఒక మార్కెటు సామీప్యమును కలిగించుట ద్వారా ఎగుమతుల పెంపుదల కోసం దోహదపడే విధంగా ఈ ప్రతిపాదనను . రూపొందించుట జరిగినది. పదకొండు ఇతర దేశాలతో కలిసి మార్కెట్ సామీప్యంపై ఒక పత్రాన్ని తొమ్మిది దేశాలతో కల్సి వ్యవసాయ వస్తువులకు ఎగుమతి అనే credits మరొక పత్రమును గూడా భారతదేశం రూపొందించినది. వ్యవసాయ ఒడంబడిక వల్ల భారతదేశపు వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు ఇటీవలి కాలంలో పెరిగినవి. అదే కాలంలో దిగుమతులు తగ్గినవి. ఈ విధంగా భారతదేశం ప్రయోజనం పొందినదని చెప్పవచ్చును.

## ప్ర. 2. వ్యాపార శేషం (లేదా) వర్తక శేషం.

ప్రపంచంలో మధ్య జరిగే వ్యాపారాన్ని అంతర్జాతీయ వ్యాపారం అంటారు. మరో విధంగా చెప్పాలంటే ప్రపంచంలోని వివిధ దేశాల భౌగోళిక

ఎల్లలు దాటి జరిగే వస్తు సేవల మార్పిడి అంతర్జాతీయ వ్యాపారం. దీనిని విదేశీ వ్యాపారం అంటారు.

**భారతదేశం ఎగుమతిచేయు ప్రధాన వస్తువులు :** చేతితో తయారుచేసిన వస్తువును (వజ్రాలు, నగలతోసహా) రెడిమెడ్ దుస్తులు ఇంజనీరింగ్ వస్తువులు, కాఫీ, తేయాకు, పొగాకు, జీడి మామిడి పండ్లు, కూరగాయలు మొ|| భారతదేశం నుండి ఎగుమతులు ప్రధానంగా అమెరికా, ఇంగ్లాండు, జర్మనీ, జపాన్ మొదలైన దేశాలకు జరుగుతాయి.

ఇతర దేశాల నుండి భారతదేశం దిగుమతి చేసుకునే వస్తువులలో ప్రధానంగా పెట్రోలియం, ముడిచమురు, లూబ్రికెంట్లు, లోహాలు, ముత్యాలు మొదలైనవి. ప్రధానంగా జపాన్, అమెరికా, ఇంగ్లాండు, జర్మనీ, రష్యా మొదలైనవి.

**వ్యాపార శేషం:**

అంతర్జాతీయ వ్యాపారంకు సంబంధించిన లెక్కలు ప్రధానంగా రెండు రకాలు.

(1) వ్యాపార శేషం (2) వ్యాపార చెల్లింపుల శేషం.

**1. వ్యాపార శేషం:** ఎగుమతుల విలువ దిగుమతుల విలువ కంటే అధికంగా ఉంటే దానిని అనుకూల వ్యాపార శేషం అంటారు. ఎగుమతుల విలువకంటే దిగుమతుల విలువ ఎక్కువగా ఉంటే దాన్ని ప్రతికూల వ్యాపార శేషం అంటారు.

**2. వ్యాపార చెల్లింపుల శేషం:** దృశ్యాంశాలు, అదృశ్యాంశాలు, దిగుమతి విలువ, ఆ రెండింటి ఎగుమతి విలువకు మధ్య తేడాను వ్యాపార చెల్లింపుల శేషం అంటారు. ఆ విధంగా వ్యాపార చెల్లింపుల శేషంలో వ్యాపార శేషం కూడా ఒక భాగమే. విదేశీ వ్యాపార శేషం, భౌతిక వస్తువుల ఎగుమతి, దిగుమతులను మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటుంది. ఇందు ముఖ్యమైన సేవలు షిప్పింగ్, భీమా, బ్యాంక్ వడ్డీ చెల్లింపులు, లాభాల పంపిణీ. విదేశీ యాత్రికుల వ్యయం మొదలైనవి విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం భౌతిక వస్తువుల లావాదేవీలతోపాటు సేవలకు వ్యవసాయ ఉత్పత్తి మార్కెటింగ్ సంబంధించిన లావాదేవీలను కూడా పరిగణనలోనికి తీసుకుంటుంది. వీటినే దృశ్య అంశాలు, అదృశ్య అంశాలు అని పిలుస్తారు. కనిపించే భౌతిక వస్తువుల ఎగుమతి, దిగుమతుల మధ్య తేడాను వ్యాపార శేషమని అంటారు. వీటితోపాటు సేవలను, రవాణాను, పరిగణిస్తే వ్యాపార చెల్లింపుల శేషమని అంటారు. వీటితోపాటు సేవలను, రవాణాను పరిగణిస్తే వ్యాపార చెల్లింపుల

శేషమంటారు. వ్యాపార చెల్లింపుల లెక్కలోని కరెంట్ ఖాతాలో వ్యాపార శేషం మనకు తెలుస్తుంది. వ్యాపార చెల్లింపుల శేషం ఒక దేశం యొక్క అంతర్జాతీయ వ్యాపార స్థితిని తెలియచేస్తుంది.

**ప్ర. 3. ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO)**

ప్రపంచ వాణిజ్య సంస్థకు (WTO) సంబంధించిన సూత్రాలు గాట్ చట్టం, 1947లో పొందుపరచబడినాయి. వీటిని క్రింది విధంగా వివరించవచ్చు.

**1. స్వేచ్ఛావర్తకం సూత్రం:** విదేశీ వ్యాపారంలో దేశాల మధ్య ఉన్న సుంకాలకు సంబంధించిన అడ్డంకులను తొలగించినట్లయితే విదేశీ వర్తక ప్రోత్సహించబడుతుంది అనేది గాట్ సమావేశాలలో ప్రముఖంగా గుర్తించడం జరిగింది. వర్తకపు అవరోధాలలో భాగంగా కస్టమ్స్ సుంకాలను, పరిమాణాత్మక ఆంక్షలు లేదా దిగుమతి ఆంక్షలను మరియు ఋణాలు ఇంకా ఇతర రకాల మార్గాల ద్వారా ప్రపంచ దేశాల మధ్య స్వేచ్ఛా వర్తకాన్ని ప్రోత్సహించటం.

**2. నిబంధనల ఆధారిత వర్తకపు పద్ధతి:** ప్రపంచ వర్తకాన్ని నిస్పక్షపాతంగా జరపటానికి కావలసిన నియమాలను రూపొందించి వర్తకాన్ని సమర్ధవంతంగా ప్రోత్సహించటాన్ని WTO అనేక నియమాలను రూపొందించింది. అంతేగాక ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారంలో ఉన్న సభ్యదేశాలు వ్యాపారంలో ఉండే వివాదాలను పరిష్కరించటానికి ఒక వివాదాల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారు.

**3. పారదర్శకత:** అంతర్జాతీయ వర్తకంలో సభ్యులు అనుసరించే విధానాలను నోటిపై చెయ్యటం ద్వారా వర్తక విధానాలలో పారదర్వకతను అనుసరించవచ్చు. అంతేకాక సభ్య దేశాలు అనుసరించే వ్యాపార విధానాన్ని WTO నిర్ణీత కాలానికి సమీక్షచేస్తుంది.

**4. అత్యంత అభిమాన దేశం భావన:** సభ్యదేశాలలోని ప్రతిదేశం కూడా తరదేశాలను అత్యంత అభిమాన దేశంగా భావించవలె. సభ్యదేశాలలో ఒకదేశం మరొక వర్తక భాగస్తునికి ఇచ్చే విలువ గుర్తింపు WTOలోని ఇతర సభ్యదేశాలకు కూడా ఇవ్వవలె. అపుడు అన్ని దేశాలు కూడా అత్యంత ఆదరణ పొందిన దేశాలు అవుతాయి.

**5. పోటీకి సంబంధించి సూత్రం:** WTO వర్తక విధానం బహిరంగంగా మరియు వాస్తవమైన స్వేచ్ఛాయుతమైన పోటీ విధానాన్ని అనుసరిస్తుంది. ఈ విధానంవలన స్థానిక మార్కెట్ మరియు విదేశీ మార్కెట్లో పోటీ వేగవంతం అవుతుంది.

**6. ప్రత్యేక హోదా:** అభివృద్ధి చెందుతున్న మరియు అల్పాభివృద్ధి చెందిన దేశాలను ప్రత్యేక ట్రీట్ మెంట్ ఇవ్వడం అభివృద్ధి చెందిన దేశాల విదేశీ వర్తక అవసరాలను చూడటానికి ఒక ప్రత్యేక కమిటీని వేసి తద్వారా ఆయాదేశాల అభివృద్ధి మరియు వర్తకంలను పరిశీలిస్తుంది. అంతేకాక అభివృద్ధి చెందుతున్న మరియు అల్పాభివృద్ధి చెందిన దేశాల విషయంలో ఒక సామాజిక వైవిధ్యం కలిగిన ప్రత్యేక వర్తక విధానాన్ని WTO అనుసరిస్తుంది.

***